सत्यमेव जयते

Ministry of Corporate Affairs
Government of India

# క్యాపిటల్ మార్కెట్ గురించి ఔత్సాహికులకు మార్గదర్శకాలు



భారతదేశపు పెట్టుబడిదారుల సప్తాహం

జూలై 12 నుండి 17, 2010 వరకు

పెట్టుబడిదారులకు సంవత్సరాంతం పెట్టుబడులు పెట్టేందుకు ప్రారంభం


***Published by***

**THE INSTITUTE OF Company Secretaries of India**

IN PURSUIT OF PROFESSIONAL EXCELLENCE

Statutory body under an Act of Parliament

Editor :
**Prithvi Haldea**
PRIME Database

Under the aegis of Investor Education and Protection Fund.

सत्यमेव जयते

Ministry of Corporate Affairs
Government of India

# క్యాపిటల్ మార్కెట్ గురించి ఔత్సాహికులకు మార్గదర్శకాలు



## భారతదేశపు పెట్టుబడిదారుల సప్తాహం

జూలై 12 నుండి 17, 2010 వరకు


పెట్టుబడిదారులకు సంవత్సరాంతం పెట్టుబడులు పెట్టేందుకు ప్రారంభం

***Published by***

**THE INSTITUTE OF Company Secretaries of India**
IN PURSUIT OF PROFESSIONAL EXCELLENCE
Statutory body under an Act of Parliament

सत्यमेव जयते

Ministry of Corporate Affairs
Government of India
Shastri Bhawan, New Delhi-110 001



# MESSAGE

The Ministry of Corporate Affairs has decided to mainstream the investor awareness program as a national agenda during the current financial year. For this purpose, we have partnered with a number of institutions who will be organizing more than 3,000 investor programmes throughout the country during the current financial year. We are also organizing the 'India Investor Week' during July 2010 with the theme 'Informed investor – an Asset to Corporate India'. The Ministry is bringing out a comprehensive investor guide on this occasion which will help the aam aadmi desirous of making investments to understand their rights and responsibilities as well as various investment instruments along with their associated risks and returns. I am sure that the publication of this Book will be a significant step in spreading awareness on investor issues and will help in integrating the common man into the corporate economy of the country.

Salman Khurshid
Minister of State (I/C) for
Corporate Affairs

सत्यमेव जयते

Ministry of Corporate Affairs
Government of India
Shastri Bhawan, New Delhi-110 001



# MESSAGE

With a view to convert the investor education and awareness programme of the Ministry into a mass movement, it has been decided to upscale this initiative in a big way and to bring a number of organizations as partners in this area. In order to educate the investors in an easy to understand manner, the Ministry has decided to bring out a book that provides lucid information on various investment instruments and the rights and responsibilities associated with each one of them. The publication of this book will help in encouraging a much larger number of common people to participate in the corporate economy. This will be a small contribution by the Ministry of Corporate Affairs towards the national agenda of inclusive growth. I am sure that a large number of investors – existing and potential – will benefit from the content of this Book which has been edited by Shri Prithvi Haldea, a noted expert on the subject.

R. Bandyopadhyay
Secretary,
Ministry of Corporate Affairs

# విషయసూచిక


1. పెట్టుబడిదారులను చైతన్యం మరియు లక్షణం కలుగజేసే నిధి ........... 2
2. సంపాదకుని 20 మంత్రాలు.................................................... 4
3. పెట్టుబడిదారుల హక్కులు .................................................... 11
4. బ్రోకర్లు మరియు సబ్-బ్రోకర్లతో వ్యవహరించడం ....................... 16
5. ఏ సంస్థను ఎవరు నియంత్రిస్తారు ........................................... 23
6. స్వీకారం మరియు సంబంధం లేదనడం .................................... 24

## పెట్టుబడిదారులలో చైతన్యం మరియు రక్షణను కలుగజేసే నిధి
## (ఇన్వెస్టర్ ఎడ్యుకేషన్ అండ్ ప్రొటెక్షన్ ఫండ్)

పెట్టుబడిదారులను చైతన్యవంతులను చేయడానికి మరియు రక్షణ కల్పించడానికి ఏర్పాటు చేయబడిన నిధి (ఐ.ఐ.పి.ఎఫ్)ను పెట్టుబడిదారులలోని అవగాహనను పెంపొందించ డానికి మరియు వారి శ్రేయస్సును కాపాడడానికై ఉద్దేశింపబడి, కంపెనీల చట్టం 1956 క్రింద నెలకొల్పబడింది.

ఐ.ఇ.పి.ఎఫ్ ద్వారా నిర్వహింపబడే కార్యకలాపాలు వారిలో బోధనలు మరియు పత్రికా ప్రసారాల ద్వారా పెట్టుబడిదారులను చైతన్యవంతులను చేయడంతో సహా ఒక సదవగాహనను కల్పించడం, ఈ విధమైన ప్రోత్సాహాన్నిచ్చే వివిధ ప్రాజెక్టులను చేపట్టడానికి నిధులను సమకూర్చడం వంటివి. ఐ.ఇ.పి.ఎఫ్. ఈ విధమైన లక్ష్యసాధనకు వెబ్ సైట్లను కూడా స్పాన్సర్ చేయడం జరిగింది.

**పెట్టుబడిదారులకు సంబంధించిన ఐ.ఇ.పి.ఎఫ్. వారి వెబ్ సైట్లు**

### iepf.gov.in

క్యాపిటల్ మార్కెట్‌కు సంబంధించిన అన్ని విశేషాలతో సమాచార అవసరాలను ఈ వెబ్ సైట్ తీరుస్తుంది. అంతే కాకుండా ఈ సమాచారాన్ని చిన్న తరహా పెట్టుబడిదారులకు సులభంగా అర్థమయ్యే భాషలోనే వివరిస్తుంది.

ప్రస్తుతం ఈ వెబ్‌సైట్ ఐ.పి.ఓ.లో పెట్టుబడిదారులకు సంబంధించిన సమాచారాన్ని, మ్యూచువల్ ఫండ్స్‌లో, స్టాక్ పై లావాదేవీలు (స్టాక్ ట్రేడింగ్), డిపాజిటరీ ఎక్కౌంట్లు, డెట్ మార్కెట్, డిరైవేటివ్స్‌న, ఇండిసెస్, ఇండెక్స్ ఫండ్స్, పెట్టుబడి దార్ల ఇబ్బందులు, సమస్యలు, ఫిర్యాదులలో మధ్యవర్తిత్వం (స్టాక్ ఎక్స్చేంజ్) నేరపడం, చేయవలసినవి, చేయకూడని పనులను గురించి కూడా వివరిస్తూ వుంటుంది.

12 ప్రముఖ ప్రాంతీయ భాషలతో పాటుగా ప్రస్తుతం ఈ వెబ్ సైట్ ఇంగ్లీష్ మరియు హిందీ భాషలలో అందుబాటులో వుంది.

### watchoutinvestors.com

నేరాలనుండి, మోసాలనుండి రక్షించుకోవడానికి మనకి మంచి, మేలైన మార్గం ఆత్మరక్షణ ఒక్కటే. ప్రపంచంలోనే మొట్టమొదటి సారిగా చేయబడే ఈ ఉచిత సేవ పెట్టుబడిదారులకు ఆపన్నహస్తం ఇస్తుంది. మోసపూరిత మరియు అనుమతి లేకుండా నడుపబడుతున్న కంపెనీల బారి నుండి తమను తాము రక్షించుకునే విధంగా పెట్టుబడిదారులకు సహకరిస్తూ అలాగే, ఇంటర్మీడియరీస్ (మధ్యవర్తులు) నుండి మరియు స్వతంత్ర వ్యక్తుల నుండి కూడా రక్షణను కల్పిస్తూ వుంటుంది. ప్రస్తుతం అటువంటి వాటికి సంబంధించిన ఒక జాతీయ వెబ్ సైట్ ఆధారిత రిజిస్ట్రీ వంటిది ఈ వెబ్‌సైట్.

watchoutinvestors.comలో పెట్టుబడిదారులు త్వరగా, సమర్ధవంతంగా మరియు స్నేహపూరిత వాతావరణంలో సెర్చ్ చేసుకోవడానికి వీలవుతుంది. అలాగే అటువంటి వాటి నుండి, అటువంటి వ్యక్తుల నుండి వ్యాపారులకు సంబంధించిన సమాచారాన్ని స్తుంది. ఈ సమాచారాన్ని వారు పెట్టబోయే పెట్టుబడులకు ముందు ఎంతగానో ఉపయోగ పడుతుంది. వారి పోర్ట్ ఫోలియో మరియు అటువంటి వ్యక్తుల, సంస్థల విషయంలో కూడా ఈ సమాచారం వారికి మిక్కిలి ఉపయోగకారిగా వుంటుంది.

## సంపాదకుని 20 మంత్రాలు

31 మే, 2010 నాటికి ఈ వెబ్ సైట్ 1,06,000 దండనకు గురైన/విధుల నిర్వహణలో లోపాలతో వుండే వాటి గురించి 79,517 కంపెనీలు/వ్యాపార సంస్థలను మరియు 33,947 వ్యక్తులను గురించి లిస్టు చేయడం జరిగింది. ఇవన్నీ కూడా అనేక రెగ్యులేటరీ సంస్థలు అనగా బి.ఎస్.ఇ, సి.డి.ఎస్.ఐ, సి.ఎల్.బి., డి.ఇ.టి., డి.ఆర్.టి., ఇ.ఎఫ్.పి.ఓ., ఐ.ఆర్.డి.ఏ., ఎమ్.సి.ఏ., ఎన్.హెచ్.బి., ఎన్.ఎస్.డి.ఐ., ఎన్.ఎస్.ఇ., ఆర్.బి.ఐ., ఆర్.ఓ.సి. మరియు ఎస్.ఇ.బి.ఐ. మున్నగు వాటితో సహా ఉన్నాయి.

watchoutinvestors.comను కొన్ని లక్షల పెట్టుబడిదారులు ఉపయోగించుకుంటు న్నారు (31 మే, 2010 నాటికి 27 లక్షలకు పైబడే).

### investorhelpline.in

వివిధ అధికార సంస్థలను గురించి అంటే కంపెనీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, కంపెనీల రిజిస్ట్రాటర్, సెక్యూరిటీస్ మరియు ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా మరియు భారతీయ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఈ వెబ్ సైట్ ద్వారా ఫిర్యాదులనే చేపట్టడం జరిగి పరిష్కరింపబడతాయి. కంపెనీలకు మరియు సంబంధిత రెగ్యులేటర్స్ – ఉభయులకు కూడా వారి వారి ఇబ్బందులను, సమస్యలను చక్కబెట్టడానికి సులభంగా నింపడానికి వీలుగావుండే ఫారాలలో పెట్టుబడిదారుల క్యాపిటల్ మార్కెట్ మరియు కంపెనీ డిపాజిట్లకు సంబంధించిన ఇబ్బందులను, ఫిర్యాదులను ఈ వెబ్ సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో వాటి పరిష్కారంలో ఎంతవరకు పురోగతి సాధించడం జరిగిందో తెలుసుకోవచ్చును.

అధిక సంఖ్యలో వుండే పెట్టుబడిదారులు ఈ సౌకర్యాన్ని ఉపయోగించుకుంటున్నారు.

దురాలోచనతో పొదుపు చేయండి, కుదువ పెట్టండి, వివేకంతో, తెలివితేటలతో పెట్టుబడులు పెట్టండి.

### పెట్టుబడి పెట్టడం

పెట్టుబడి పెట్టడం అన్నది తప్పనిసరి.

మీరు పెట్టుబడి పెట్టాలి లేకపోతే మీరు పొదుపు చేసిన డబ్బు రాను రాను దాని విలువను పోగొట్టుకుంటుంది/కొనుగోలు శక్తి క్షీణించిపోతుంది.

అయితే, అనాలోచితంగా, అశ్రద్ధగా, నిర్లక్ష్యంతో పెట్టే పెట్టుబడులు మీ సంపదకు అనర్థాన్ని, అభద్రతను కలిగిస్తాయి.

**తెలివిగా పెట్టుబడి పెట్టడంలో 20 మంత్రాలు.**

**మంత్రం 1.**

**ప్రాధమికంగా బలంగా, ధృడంగా వున్న కంపెనీలలోనే పెట్టుబడి పెట్టాలి.**

- తాత్కాలికమైన, స్థిరంగా లేనటువంటి లేక చిల్లరగా అంత ప్రాముఖ్యం లేని వాటికి ప్రయత్నించకండి.
- బలమైన, ధృఢమైన, ప్రాథమిక విలువలున్న కంపెనీలలోనే పెట్టుబడి పెట్టండి. మార్కెట్లో సంభవించే ఒత్తిళ్లను ఇటువంటివి మాత్రమే తట్టుకుని నిలబడగలవు. అలాగే, దీర్ఘకాలం పాటు చక్కగా సమర్ధవంతంగా ఇవి పనిచేయగలవు.
- ఈక్విటీ పెట్టుబడులను తిరిగి కంపెనీకు గాని, ప్రమోటర్లకు గాని అమ్మడానికి వీలు కాదు.
- బలంగా వుండే స్టాక్స్ కూడా లిక్విడ్ రూపంలో వుండేటటువంటివే.

**మంత్రం 2.**

**జాగ్రత్తగా చదవండి.**

- మీరు కష్టపడి సంపాదించిన సొమ్ముతో పరాచికాలాడకండి.
- తగినంత శ్రద్ధ, జాగ్రత్త తీసుకోవడం తప్పనిసరి.
- ఆఫర్‌ను పూర్తిగా, జాగ్రత్తగా చదవండి. ప్రస్తుత కాలంలో 1000 పేజీలకంటే మించి వుండే ఆఫర్ డాక్యుమెంట్‌ను చదవడం కష్టమే. అలాగే, సంక్షిప్తంగా వెలువడే ప్రాస్పెక్టస్‌ను చదవడం కూడా కష్టమైనదే. అయినప్పటికీ కూడా మీరు చదవడం అన్నది చాలా ముఖ్యం. తప్పనిసరి అయినది. కష్టనష్టాలను లిటిగేషన్లను, ప్రమోటర్‌కు సంబంధించిన వివరాలు, కంపెనీ చరిత్ర, ప్రాజెక్ట్ వివరాలు, ఇష్యూ జారీ చేయడంలో ఉన్న ఉద్దేశం, లక్ష్యం, తర్వాత ముఖ్యమైన ఆర్థిక వివరాలకు సంబంధించిన కనీసం కొన్ని సెక్షన్లనైనా చదవండి తప్పనిసరిగా.

**మంత్రం 3**

**జీవితకాలం వుండే పెట్టుబడుల విధానాన్ని అనుసరించండి.**

- మీరు యవ్వనంలో ఉన్నప్పుడే అధికమైన రిస్కును, తెగింపును తీసుకో గలరు.
- 50 ఏళ్ళు దాటుతున్నపుడు మీరు రిస్కుతో కూడుకున్న పెట్టుబడుల నుండి బయట బడడం ఆలోచించండి.
- 50/60 ఏళ్లు వచ్చే సరికి మీరు పూర్తిగా ఈక్విటీల నుండి బయట పడాలి. (కొత్తగా సంపాదన లేనప్పుడు మీ క్యాపిటల్ సొమ్మును మీరు పోగొట్టుకునే ప్రసక్తే ఉండకూడదు. ఈ లేటు వయసులో మీరు చూడవలసినవి. మంచివి ఇంకా ఎన్నో వున్నాయి. టి.వి.ల్లో చూసే ధరల హెచ్చు తగ్గుల సూచికల కంటే

**మంత్రం 4.**

**ఐ.పి.ఓ.లలో పెట్టుబడి పెట్టండి.**

- ఐ.పి.ఓ.లు మంచి ఎంట్రీ పాయింట్లు
- లిస్టింగ్ జరుగుతున్న రోజున జరిగే అమ్మకాలలో ఇంచుమించుగా అన్ని ఐ.పి.ఓలు కూడా ప్రోత్సాహకరమైన, ఇంకా చెప్పాలంటే చాలా సందర్భాలలో అధిక మొత్తంలో రాబడి (రిటర్న్)ను ఇస్తాయి. లాభాన్ని దక్కించుకోకుండా వదిలేసే పెట్టుబడిదారుడు మరీ అత్యాశాపరుడైనా అయి వుండాలి లేదా కంపెనీ/పరిశ్రమ/మార్కెట్‌ను గురించి తప్పుడు అభిప్రాయంతో వుండి వుండవచ్చు. అప్పుడు అతను ఐ.పి.ఓ. ను తప్పు పట్టకూడదు. అయితే, జ్ఞాపకం వుంచుకోండి.
- మీరు ఐ.పి.ఓ.లను కొనవలసి వుంఉటంది. వీటిని పెట్టుబడిదారునిపై బలవంతంగా రుద్దడం అనేది ఏమీ వుండదు.
- సమస్య ఏమిటంటే మనం ఐ.పి.ఓ.కు స్థంభంపైన పెడతాం. ఈ ఆలోచన ఎల్లకాలం బాగా పనిచేయాలని ఆశిస్తాం. లిస్టింగ్ చేసిన రోజునే ఐ.పి.ఓ. ఒక లిస్టెడ్ స్టాక్‌గా అవుతుంది. అటు తర్వాత దానీ ప్రవర్తన, తీరు కూడా అలాగే వుంటుంది.
- మీరేదైనా ఒక ఐ.పి.ఓ.లో గానీ లేక ఒక కంపెనీలో గాని పెట్టుబడి పెట్టే విషయంపై ఒక నిర్ణయానికి రండి. ఒకవేళ అది ఐ.పి.ఓ. అయినట్లయితే, లిస్టింగ్ రోజున ఎగ్జిట్ అవండి. ఒకవేళ కంపెనీ అయితే అలాగే పెట్టుబడి దారునిగానే వుండండి – లిస్టెడ్ స్టాక్‌లో మాదిరిగా.

  ఏమైనప్పటికీ, క్యు.ఐ.బి. ఓవర్ సబ్ స్క్రిప్షన్ ఆరోగ్యవంతమైనదిగా వుంటేనే పెట్టుబడి పెట్టండి.

  అలాగే పెట్టుబడి పెట్టడానికి ఏ.ఎస్.బి.ఏ. ప్రక్రియను ఉపయోగించండి.

**మంత్రం 5**

**కచ్చితంగా ప్రతి పి.ఎస్.యు (పబ్లిక్ సెక్టార్ అండర్టేకింగ్) ఐ.పి.ఓ.లో పెట్టుబడి**

- కేవలం లాభాలు గడించే పి.ఎస్.యు. ల నుండే ఐ.పి.ఓ.లు జారీ చేయబడుతూ వుంటాయి. అదే కాకుండా రిస్క్ కానీ మోసం కాని పెద్దగా ఏమీ వుండదు.
- రిటైర్ పెట్టుబడిదారులకు ఎప్పుడూ డిస్కౌంటు కూడా వుంటుంది.
- లిస్టింగ్ ధరను చూసి కంగారు పడకండి. పెట్టుబడి పెట్టడం కొనసాగిస్తూనే వుండండి.

**మంత్రం 6**

**మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడి పెట్టండి. కానీ సరైన ఫండ్‌ను మరియు సరైన పథకాన్ని మాత్రం ఎంచుకోండి.**

- భారతదేశంలో మ్యూచువల్ ఫండ్స్ కార్పొరేట్ సొమ్ముతో శాసింపబడుతున్నాయి.

అందుచేత చిన్నకారు పెట్టుబడిదారుల మీద అంతగా దృష్టిని పెట్టవు.

- అయినప్పటికీ కూడా, మ్యూచువల్ ఫండ్స్ చిన్నకారు పెట్టుబడిదారులకు ఒక మంచి అవకాశం వంటిదే.
- ఎన్నో మ్యూచువల్ ఫండ్స్ ఉన్నాయి. ఎన్నో రకాల స్కీములున్నాయి. అయితే, సరైన వాటినే ఎంచుకోండి.

**మంత్రం 7**

**అమ్మడం ఎలాగో నేర్చుకోండి.**

- చాలామంది పెట్టుబడిదారులు పెట్టుబడి పెట్టడం, ఆపైన ఇక మాట్లాడక ఊరుకోవడం చేస్తూవుంటారు. (ప్రచార సాధనాల (మీడియా) ద్వారా చాలా మంది అనుభవజ్ఞులు కూడా ఇచ్చే సలహా ఏమిటంటే కొనమని అలాగే దగ్గరే వుంచేసుకోమని. ఎప్పుడో గాని అమ్మవద్దని)
- మీ బ్యాంక్‌లో ఉన్నంతవరకు లాభం లాభమే. (అంతేకాని మీ రిజిస్టర్‌లో గానీ లేక మీ ఎక్సెల్ షీట్‌లో మాత్రం కాదు).
- జ్ఞాపకం ఉంచుకోండి. మార్కెట్ లాభాలను పెరగాలని మీరు శాసించ లేరు. అందుచేత అత్యాశకు పోకండి.
- లాభాలను కొంత మేర ఒక లక్ష్యాన్ని పెట్టుకుని, అప్పుడు అమ్మకాలు చేయండి.

**మంత్రం 8**

**రిజిస్టర్ కాబడిన మధ్యవర్తుల (ఇంటర్మీడియరీస్) ద్వారానే వ్యవహారాలు చక్కబెట్టుకోండి.**

- మార్కెట్‌లో చాలామంది అనధికార, అనుమతి లేని వ్యక్తులు మిమ్మల్ని ఊరిస్తారు అధిక లాభాల (రిటర్న్స్) ఆశ చూపించి అటు తర్వాత మీ డబ్బుతో మటుమాయమైపోతారు.
- రిజిస్టర్ కాబడిన మధ్యవర్తుల (ఇంటర్మీడియరీస్)తో వ్యవహరించడమే మంచిది, క్షేమకరమైనది కూడా. ఇదీ మీకు చట్టపరమైన రెగ్యులేటరీ చర్యలు చేపట్టేందుకు వీలు కలిగిస్తుంది.

**మంత్రం 9**

**అత్యాశ మిమ్మల్ని అతి సులభంగా వలలో పడవేయనీయకండి.**

- ఎంతోమంది స్కామ్ స్టర్స్ మీ చుట్టూ తిరుగుతూ మీ అత్యాశను చూసి మిమ్మల్ని లోబరచుకోవాలని చూస్తూ వుంటారు.
- చాలా వరకు ఇటువంటి స్కామ్స్ చిన్నకారు పెట్టుబడిదారులనే దోచుకుంటూ వుంటాయి.

- ఇటువంటి వారు మిమ్మల్ని, మీ డబ్బును దోచుకుపోనివ్వకుడా జాగ్రత్తగా ఉండండి.

**మంత్రం 10**

**ప్రచార సాధనాల (మీడియా)తో జాగ్రత్తగా వుండండి. ముఖ్యంగా స్టాక్ ఎక్ఛేంజ్ సంబంధిత సలహాలిచ్చే ఎలక్ట్రానిక్ ప్రచార సాధనాలతో.**

- ఎంతో మంది 'సాధువులు' మార్కుట్లో ఉన్నారు, మీరు ఉచిత సలహాలివ్వడానికి.
- నిజంగా చెప్పాలంటే ఇటువంటి సలహాదారులలో చాలామంది తమ ఇతరత్రా, వ్యక్తిగతమైన, ఆశతో ఉంటారు.
- ఎస్.ఎమ్.ఎస్. మరియు ఇ-మెయిల్స్ ద్వారా అమ్ముతూ వుండే క్షణంలో లక్షాధికారి అనే నినాదాల నంఉడి మీరు మెళుకువగా ఉండండి.

**మంత్రం 11**

**ప్రకటన (అడ్వర్టైజ్‌మెంట్స్)లను చూసి మోసపోకండి.**

- ప్రకటనల ప్రధాన లక్ష్యం మిమ్మల్ని మెప్పించి, మీ అంతట మీరు మంచివాళ్లనుకోవాలని.
- ఆకర్షణీయమైన ప్రకటనలు ద్వారాను, హెడ్‌లైన్ల ద్వారాను, కంటికింపుగా కనిపించే ఆకర్షణీయమైన ప్రదర్శనల తోనూ, అందమైన, ఆకర్షించే సందేశాలతోనూ మోసపోకండి.

**మంత్రం 12**

**ఫిక్సెడ్/గ్యారంటీడ్ పథకాల రిటర్న్సతో జాగ్రత్తగా వుండండి.**

- బ్యాంకులిచ్చే రేట్లకంటే ఇంకా ఎక్కువగా లాభం వచ్చేలాగ ఇస్తామని ఎవరైనా అంటే వారిని అనుమానించవలసిందే.
- ప్లాంటేషన్ కంపెనీలు అత్యధిక లాభాలను ఇస్తామని వాగ్దానం చేసేయి అన్న విషయం గుర్తుకు తెచ్చుకోండి. (కొన్ని సందర్భాలలో మొదటిరోజునే 50 శాతం వరకు)

**మంత్రం 13**

**గ్రే మార్కెట్ ప్రీమియా విషయంలో జాగ్రత్తగా వుండండి.**

- ఇవన్నీ అసహజమైనవి, కృత్రిమమైనవి. సాధారణంగా ప్రమోటరే పుట్టించినటువంటివి.

**మంత్రం 14**

**కొన్ని రంగాలలో కృత్రిమంగా పుట్టించే అత్యుత్సాహంతో పొంగిపోకండి.**

- ప్రస్తుతం ఉన్న ఇటువంటి అసహజమైన అత్యుత్సాహం ఎక్కువగా లాజిస్టిక్స్ మరియు ఇన్ఫ్రాస్ట్రక్చర్ రంగాల చుట్టూ వుండేవి.

- ఒక రంగంలో వుండె అన్ని కంపెనీలు మంచివి కాదన్న విషయం గుర్తుంచుకోండి. కొన్ని మంచి కంపెనీలుండవచ్చు, కాని చాలా వరకు చెడ్డవే.
- ప్రస్తుతం ఒక రంగంలో వున్న వింత ధోరణిని చూసి కొన్ని కంపెనీలు వాటి పేర్లనే మార్చి వేస్తూ వుంటాయి అటువంటి వాటికి తగ్గట్టుగా, జాగ్రత్తగా వుండాలి మీరు ఇటువంటి విషయాలలో.

**మంత్రం 15**

**హాయిగా, ఏ ఇబ్బంది వుండకూడదని అతిగా ఇటువంటి ఊహాలపై ఆధారపడకండి. ముఖ్యంగా ఈ క్రింది వాటి విషయంలో.**

- ఐ.పి.ఓ. గ్రేడింగ్.
- ఇండిపెండెంట్ డైరెక్టర్స్

**మంత్రం 16**

**కేవలం ఎక్కౌంట్స్ ఆడిట్ చేయబడ్డాయి కదా అని, దానిమీద ఆధారపడి గుడ్డిగా ఏ నిర్ణయం తీసుకోకండి.**

- దొంగ లెక్కలు, దొంగ ఎక్కౌంట్లు చూపిస్తూ వున్న సంఘటనలు చాలా వున్నాయి. అలాగే అసత్యపు ఆర్థిక లాభాలను గురించి కూడా దీనికి మంచి ఉదాహరణ సత్యం కంప్యూటర్స్ కేసే.
- ఎక్కౌంట్స్‌తో పాటు వుండే క్వాలిఫికేషన్స్ మరియు నోట్స్‌ను కూడా జాగ్రత్తగా చదవండి.
- ముఖ్యంగా అసహజంగా కనిపించే పార్టీ ట్రాన్సక్షన్లకు సంబంధించిన ఎంట్రీలు, విషయంలోనూ, సండ్రీ డెటార్స్, సబ్సిడియరీ ఎక్కౌంట్స్ విషయాలలో కూడా.

**మంత్రం 17**

**చవకగా వుండే షేర్లు కొనాల్సినంత అగత్యం లేదు.**

- ధరను కాదు మీరు వెంటాడవలసింది. విలువనే మీరు వెంటాడాలి.
- ధర తక్కువగా వుండవచ్చు, కంపెనీ వాస్తవంగా సరిగా నడవడం లేదు (కానీ కంపెనీ/ అటువంటి రంగంలో చేస్తూవుండే హంగు, ఆర్భాటం మిమ్మల్ని ఉసిగొల్పవచ్చు).
- ఇంకా ఘోరం ఏమిటంటే ధర తక్కువగా వుండవచ్చు, దాని ఫేస్ వాల్యును స్ప్లిట్ చేయడం వల్ల (500 కంపెనీలు తమ షేర్లను స్ప్లిట్ చేయడం జరిగింది).
- దీనికి ఇవ్వబడిన సంజాయిషీ: షేర్లను ముక్కలు (స్ప్లిట్)గా చేయండి, చిన్నకారు పెట్టుబడిదారులు కొనగలిగే లాగ.
- డిమాట్‌లో అంగీకరింపబడకపోయినా, ఏ ఒక్కరైనా సరే ఒక్క షేరును కూడా కొనవచ్చు.
- దీంట్లోని ముఖ్యోద్దేశం షేర్లు చాలా చవకగా ఉండేటట్లు కనిపించడానికే.

- షేరు ధర రు. 50/- ఉన్న కంపెనీలు ఈ షేరు ధరను 1:10గా స్ప్లిట్ చేయడం జరిగింది.

**మంత్రం 18**

**వారంతట వారికే షేర్లను/డిబెంచర్లను జారి చేసే ప్రమోటర్ల నుండి జాగ్రత్తగా ఉండండి.**

- ప్రమోటర్లకు కేటాయించే ప్రిఫరెన్షియల్ షేర్లు చాలా వరకు ఎప్పుడూ కేవలం ప్రమోటర్ల స్వలాభం కోసమే (సరైన, మంచి మార్గం కేవలం షేర్లను జారీ చేయడం ద్వారానే).

**మంత్రం 19**

**కార్పోరేట్ గవర్నెన్స్ ఎవార్డులను/సి.ఎస్.ఆర్. ఎవార్డులను చూసి మోసపోకండి.**

- తమ సి.జి. మరియు సి.ఎస్.ఆర్. కార్యకలాపాలను కృత్రిమంగా పెంచివేసే దొంగ కంపెనీలు వున్న సందర్భాలు అనేకం వున్నాయి.

**చివరి మంత్రం 20**

**న్యాయంగా ఉండండి.**

- మీరు ముందు న్యాయంగా ప్రవర్తించండి. అటు తర్వాత మీరు న్యాయాన్ని, ధర్మాన్ని డిమాండ్ చేయవచ్చు.
- మనం చాలా బలహీనమైన పెట్టుబడిదారులం/బలమైన పెట్టుబడిదారుల అసోసియేషన్ ఏమీ లేదు/క్రిందకు వంగి ప్రతీ దాన్ని తీసుకుంటాము.
- బలమైన ఇన్వెస్టర్ అసోసియేషన్ను స్థాపించడం గాని లేక అటువంటి దానిలో చేరడం గానీ చేయవలసిన అవసరం వుంది, మన హక్కుల పోరాటానికై.
- మన నోటి ద్వారా బలవంతంగా కక్కించడం నిరోధించబడాలి.

## పెట్టుబడిదారుల హక్కులు

### క్యాపిటల్ మార్కెట్

క్యాపిటల్ మార్కెట్ అన్నది సెక్యూరిటీస్ కోసం (ఈక్విటీ మరియు డెట్) ఉన్నటువంటిది. ఇక్కడ కంపెనీలు మరియు ప్రభుత్వం దీర్ఘకాలిక నిధులను సమకూరుస్తాయి. అలాగే సెకండరీ క్యాపిటల్ మార్కెట్ అనేది ఇటువంటి సెక్యూరిటీస్ కోసం ఉద్దేశింపబడిన ఒక ట్రేడింగ్ ప్లాట్‌ఫామ్ వంటిది. మార్కెట్ సరైన పద్ధతిలో అభివృద్ధి చెందేటట్లు అలాగే పెట్టుబడిదారుల భద్రత కోసం రెగ్యులేటరీ అథారిటీస్ – అంటే సెబి, ఆర్.బిఐ. వంటివి ఈ కార్యకలాపాలను క్రమబద్ధీకరిస్తూ, క్యాపిటల్ మార్కెట్‌ను గమనిస్తూ వుంటాయి.

షేర్ హోల్డర్స్ కంపెనీ యొక్క నిజమైన యజమానులు. కంపెనీ బాగా పని చేస్తున్నప్పుడు వారు డివిడెండ్లు మరియు క్యాపిటల్ విలువ పెరగడం (అప్రిసియేషన్) వల్ల లాభాన్ని పొందుతూ వుంటారు. అదే మాదిరిగా ఒకవేళ కంపెనీ సరిగా పనిచేయనప్పుడు వారు వారి యొక్క పెట్టుబడిని నష్టపోయే రిస్కును కలిగివుంటారు – మొత్తంగా గాని లేక పాక్షికంగా గాని.

### షేర్‌హోల్డర్‌గా పొందే హక్కులు

- కేటాయించబడినప్పుడు షేర్లు అందుకోవడానికి లేక నిర్ణయించిన కాల పరిమితి లోపున వాటిని కొనడం గాని.
- బ్యాలెన్స్ షీట్, ప్రోఫిట్ మరియు లాస్ ఎక్కౌంట్ మరియు ఆడిటర్స్ రిపోర్ట్‌తో సహా వుండే యాన్యువల్ రిపోర్టు కాపీని అందుకోవడం.
- సరైన టైములో డివిడెండ్స్‌ను అందుకోవడం.
- అనుమతింపబడిన కార్పోరేట్ సౌకర్యాలను, అంటే రైట్స్‌ను మరియు బోనస్ మొదలగు వాటిని అందుకోవడం.
- టేక్ ఓవర్, డిలిస్టింగ్ లేక బై బ్యాక్ జరిగే సందర్భంలో ఆఫర్‌ను అందుకోవడం.
- జనరల్ మీటింగ్‌లలో పాల్గొనడం, వోటు చేయడం.
- కంపెనీ యొక్క రిజిస్టర్డ్ కార్యాలయంలో చట్టబద్ధమైన రిజిస్టర్లను తనిఖీ చేయడం.
- జనరల్ మీటింగ్‌ల మినిట్స్ బుక్‌ను తనిఖీ చేయడం మరియు కాపీలను అందుకోవడం.
- మోసపూరితమైన మరియు పెట్టుబడిదారులకు సహాయపడనటువంటి కంపెనీలపై ఫిర్యాదులు చేయడం, వాటికి పరిష్కారాన్ని పొందడం.
- ఒకవేళ కంపెనీ డిఫాల్ట్ అయినట్లయితే, అటువంటి కంపెనీలపై సివిల్ లేక క్రిమినల్ ప్రొసీడింగ్స్ చేపట్టడం.
- కంపెనీ ఎత్తివేసిన సందర్భంలో రెసిడ్యువల్ ప్రొసీడ్స్‌ను అందుకోవడం.

**డిబెంచర్ హోల్డర్‌గా వుండే హక్కులు**

- నిర్ణయింపబడిన కాలంలో వడ్డీ/రిడెంప్షన్‌ను అందుకోవడం.
- కోరుకున్న విధంగా, ట్రస్ట్ డీడ్ కాపీని అందుకోవడం.
- మెచ్యూరిటీ తేదీ నాటికి డిబెంచర్ల మీద రిడెంప్షన్ చేయకుండా ఎగ్గొట్టిన సందర్భంలో సి.ఎల్.బి.కు దరఖాస్తు చేసుకోవడం.
- కంపెనీ తన అప్పులను చెల్లించని సందర్భంలో దానిని మూసివేయడానికి దరఖాస్తు చేయడం.
- సమస్య పరిష్కారానికి డిబెంచర్ ట్రస్టీకి దరఖాస్తు చేయడం.

**సెక్యూరిటీల కొనుగోలుదారునిగా/అమ్మకం దారునిగాను ఉన్న హక్కులు, ఈ క్రింది వాటిని పొందడానికి:**

- మంచి ధర
- చార్జ్ చేయబడిన ధర/బ్రోకరేజ్‌పై ఋజువు.
- సకాలంలో డబ్బు/షేర్లు
- బ్రోకర్ మరియు డిపాజిటరీ వద్ద నుండి ఎక్కౌంట్ స్టేట్‌మెంట్.

**సెక్యూరిటీల కొనుగోలుదారుని/అమ్మకందారుని విధులు**

- బ్రోకర్/డిపాజిటరీతో సరైన అంగీకారానికి వచ్చి, ఒడంబడిక చేసుకోవడం.
- అధీకృత కాంట్రాక్ట్‌నోట్‌ను కలిగి వుండడం.
- సకాలంలో చెల్లింపు చేయడం.
- షేర్లను సకాలంలో అందించడం.

**పరిష్కారాన్ని పొందే హక్కులు, ఈ క్రింది వాటిపై**

- మోసపూరితమైన ధరలు
- న్యాయవిరుద్ధమైన బ్రోకరేజ్
- షేర్లుగానీ డబ్బు గాని ఆలస్యంగా అందితే

**ఒక పెట్టుబడిదారునిగా మీ బాధ్యత**

- అన్ని విషయాలు తెలుసుకుని వుండడం.
- జాగ్రత్తగా, అప్రమత్తులై వుండడం
- మీ స్వంతంగా గానీ లేక ఒక బృందంలో గానీ వుండి మీ హక్కులను వినియోగించుకోవడం.

# చెయ్యవలసినవి మరియు చెయ్యకూడనివి

## ప్రైమరీ మార్కెట్

**చెయ్యవలసినవి:**

- ఈ క్రింది వాటిపై ప్రత్యేక దృష్టిని పెట్టి, ప్రాస్పెక్టస్‌ను/సంక్షిప్త పరచిన ప్రాస్పెక్టస్‌ను జాగ్రత్తగా చదవండి.
- రిస్క్‌తో కూడుకుని వున్న విషయాలు.
- ప్రమోటర్ల నేపథ్యం
- కంపెనీ చరిత్ర
- అపరిష్కృతంగా ఉన్న లిటిగేషన్లు మరియు చెల్లింపులు ఎగ్గొట్టడం వంటివి.
- ఫైనాన్షియల్ స్టేట్‌మెంట్స్
- ఇష్యూ యొక్క లక్ష్యం, ఉద్దేశం
- ఇష్యూ ధర యొక్క ప్రాతిపదిక
- దరఖాస్తు చేసుకోవడానికి సూచనలు
- ఏవైనా ఫిర్యాదులు, సందేహాలు వుంటే, ఆఫర్ డాక్యుమెంట్‌లో చూపించిన ప్రకారం, కంప్లయన్స్ అధికారిని సంప్రదించండి.
- సరైనకాల వ్యవధిలో మీ డిమాట్ ఎక్కౌంటుకు క్రెడిట్ కాకపోవడం గాని లేక ధరఖాస్తు సొమ్ము వాపసు రాకపోవడం గాని జరిగితే, ఇష్యూవల్ కంపెనీయొక్క కంప్లయన్స్ అధికారికి మరియు పోస్ట్ ఇష్యూ లీడ్ మేనేజర్‌కు మీ ఫిర్యాదును పంపండి.

**చెయ్యకూడనివి:**

- ఇష్యూవర్ గానీ లేక మరే ఇతర వ్యక్తిగాని చేసిన లోపాయికారి గాని లేక ఖచ్చితంగా గాని ఇచ్చిన వాగ్దానాలకు ప్రభావితం కావద్దు.
- కేవలం ప్రస్తుతం ఉన్న బుల్ రన్‌పై ఉన్న మార్కెట్ ఇండెక్స్ ఆధారంగా తీసుకుని లేక ఇదే రంగంలో ఉన్న ఏ ఇతర పరిశ్రమను గానీ లేక ఏ ఇష్యూవర్ కంపెనీ/గ్రూప్ కంపెనీ యొక్క స్క్రిప్స్‌ను చూసి గాని పెట్టుబడి పెట్టవద్దు.
- లిస్టింగ్ చేసినప్పుడు గానీ లేక ఎల్లకాలం గాని ఇష్యూవర్  కంపెనీ యొక్క షేర్ ధర ఖచ్చితంగా పెరిగి తీరాలని ఆశించకండి.

## సెకండరీ మార్కెట్

**చెయ్యవలసినవి:**

- పెట్టుబడి పెట్టే ముందు కంపెనీ యొక్క అధికార పత్రాలను, దాని యొక్క యాజమాన్యం, వారి ప్రాధమికాలు, వారు ఇటీవలే చేసిన ప్రకటనలు మరియు వివిధ చట్టపరమైన రెగ్యులేషన్స్ క్రింద వెల్లడి చేసిన ఇతర వివరణలను జాగ్రత్తగా పరిశీలించండి ఈ సమాచారాన్ని సంపాదించడానికి అనువైన ఆధారాలు ఎక్స్చేంజెస్ మరియు కంపెనీల యొక్క వెబ్‌సైట్లు, వెండర్స్ యొక్క డేటాబేస్‌లు, బిజినెస్ దినపత్రికలు మరియు ఇతర మేగజైన్లు మొదలైనవి.
- మీరు తీసుకునే రిస్కుకు సమతూలంగా వుండేటట్లు ట్రేడింగ్ మరియు ఇన్వెస్ట్‌మెంట్ వ్యూహాలను అనుసరించండి. ఎందుకంటే అన్ని రకాల పెట్టుబడులు కూడా ఎంతో కొంత రిస్కుతో కూడుకున్నటువంటివే, వాటి ప్రభావం, తీవ్రత మీరు అనుసరించే వ్యూహాన్ని బట్టి వుంటుంది.
- మీరు పెట్టుబడి పెట్టాలని నిర్ణయం తీసుకునే ముందు అటువంటి పెట్టుబడి చేయడం వల్ల సంభవించే రిస్కు ఏమిటీ అని పరిశీలించండి. అలాగే లిక్విడిటీ మరియు భద్రతా అంశాలను కూడా పరిశీలించండి.
- సెబి ద్వారా గుర్తింపు పొందిన స్టాక్ ఎక్చేంజ్‌ల లోనే మీ లావాదేవీలను జరుపుకోండి.
- సెబి ద్వారా రిజిస్టర్ కాబడిన బ్రోకర్స్ లేక సబ్ బ్రోకర్స్ ద్వారానే మీ వ్యవహారాలన్నింటిని చక్కబెట్టుకోండి.
- బ్రోకర్ వద్ద ఎక్కౌంట్ తెరవడానికి అన్ని అవసరమైన ఫార్మాలిటీస్‌ను జాగ్రత్తగా చదవండి (క్లైంట్ రిజిస్ట్రేషన్, క్లైంట్ ట్రేడ్ మెంబర్ అగ్రిమెంట్ మొ॥వి)
- 'నో యువర్ క్లైంట్' అన్న అగ్రిమెంట్‌పై సంతకం చేయండి.
- మీ బ్రోకర్‌కు, సబ్ బ్రోకర్‌కు, డి.పి.కు స్పష్టమైన, ఏ విధమైన సందేహం లేని విధంగా సూచనలివ్వండి. మీరు చేసే ప్రతీ ట్రాన్సాక్షన్‌కు కాంట్రాక్ట్ నోట్ కావాలని అడగండి అలాగే కాంట్రాక్ట్ నోట్ మీరు అందుకున్న వెంటనే దానిలో వున్న వివరాలను కూడా జాగ్రత్తగా పరిశీలించండి. ఒకవేళ ఏమైనా అనుమానాలుంటే మీ ట్రేడ్‌లో లభించే, ఎక్చేంజిల వెబ్‌సైట్‌లోని వివరాలతో పాటు, అన్ని వివరాలను జాగ్రత్తగా పరిశీలించండి.
- సకాలంలో చెల్లించవలసిన అన్ని మార్జిన్లను చెల్లించండి సక్రమంగా.
- అమ్మకం జరిగిన పక్షంలో షేర్ల/డిపాజిటరీ స్లిప్‌లను డెలివర్ చేయడం అలాగే ఒకవేళ కొనుగోలు చేసినప్పుడు నిర్ణయించిన టైము లోపల సొమ్ము చెల్లించడం చేయండి.
- బ్రోకరేజ్/చెల్లింపులు/మార్జిన్ మొ॥వి అధీకృత అధికారికి మాత్రమే చెల్లించండి.
- మార్జిన్ కోసం చేసిన కొల్లేటరల్ డిపాజిట్ చేసిన దానికి వెంటనే రసీదును తీసుకోండి.

- మీ డి.పి. వద్దనుండి మీరు తీసుకున్న ఉభయ ట్రాన్సాక్షన్లకు మరియు హోల్డింగ్ స్టేట్ మెంట్సును జాగ్రత్తగా పరిశీలించి చూడండి.
- డి.పి. ఇచ్చిన డెలివరీ ఇన్‌స్ట్రక్షన్ స్లిప్‌లను (డి.ఐ.ఎస్) జాగ్రత్తగా హ్యాండిల్ చేయండి. డి.ఐ.ఎస్. నంబర్లు ముందుగానే ప్రింట్ అయ్యేటట్లు అడగండి అలాగే మీ ఎక్కౌంట్ నంబరు కూడా ముందుగానే స్టాంప్ చేయమని కూడా అడగండి.
- మీ డిమాట్ ఎక్కౌంటులో వీలు కల్పించబడినట్లుగా ఒక వేళ మీరు తరచుగా ట్రాన్సాక్షన్లు చేస్తూ వుండనట్లయితే, ఫ్రీజింగ్ ఫెసిలిటీను ఉపయోగించుకోండి.
- అన్ని ముఖ్యమైన డాక్యుమెంట్లు కాపీలను మీ వద్ద జాగ్రత్తగా వుంచుకోండి. ట్రాన్సాక్షన్ చేసేముందు మీలో వున్న అనుమానాలను, సందేహాలను నివృత్తి చేసుకోండి.

**చేయకూడనివి**

- ఏ పెట్టుబడిలోనైనా సరే అంతర్లీనంగా వుండే రిస్కును మరచిపోకండి.
- ఆఫ్-మార్కెట్ ట్రాన్సాక్షన్లను చేపట్టకండి.
- రిజిస్టర్ కానటువంటి ఇంటర్మీడియరీస్‌తో ఏ విధమైన వ్యవహారాలను చేపట్టకండి.
- అసహజమైన లేక గ్యారంటీడ్ రిటర్న్ పై చేసే వాగ్దానాల వలలో పడకండి.
- ట్రేడింగ్ వాల్యూమ్స్ అనూహ్యంగా పెరిగిపోయినప్పుడు లేక ధరలు లేక మీడియాలో ప్రచురితమైన ఆర్టికల్స్/కథనాల ఆధారంగా ప్రాధమికంగా బలంగా లేనటువంటి కంపెనీల (పెన్నీ స్టాక్స్) షేర్లను కొనడానికి అనవసరంగా ఉత్సాహాన్ని చూపించకండి.
- హెర్డ్సును అనుసరించకండి అలాగే మూమెంటమ్ పై ఆటలాడకండి.
- టి.వి.ఛానెల్స్ లోను / వెబ్ సైట్ల లోను/ ఎస్.ఎమ్.ఎస్.లలోను ఇచ్చే పెట్టుబడిపై సలహాలను గుడ్డిగా అనుసరించకండి.
- ఇతరులు వారు తీసుకున్న నిర్ణయాలను బట్టి లాభపడి వుండవచ్చు కానీ మీ మిత్రులు మిమ్మల్ని గట్టిగా ఒత్తిడి చేస్తున్నప్పటికీ గుడ్డిగా దేనీలోను పెట్టుబడులు పెట్టకండి.
- మార్కెట్ ఒక కాలం ప్రకారం నడపాలని మీరు ప్రయత్నించకండి.
- కంపెనీలు చూపించే ప్రభుత్వ ఏజెన్సీలు ఇచ్చిన మీ అనుమానాలను/సమస్యలను నివృత్తి చేసుకోవడానికి, వాటికి తగిన పరిష్కారం చూపించే అధికారుల దగ్గరకు వెళ్లడానికి సందేహించకండి.
- మీ డిమాట్ ఎక్కౌంటుకు సంబంధించిన ఖాళీగా వదిలివేసిన డెలివరీ ఇన్‌స్ట్రక్షన్ స్లిప్స్‌ను (డి.ఐ.ఎస్) బహిరంగంగా ఎక్కడ వదిలివేయకండి.
- మీ డి.పి.కు గానీ లేక మీ బ్రోకర్‌కు గాని సంతకం చేసిన ఖాళీగా వదిలివేసిన డి.ఐ.ఎస్.లను ఇవ్వకండి.

- అనుమతి పత్రాలను/రిజిస్ట్రేషన్లను చూసి తప్పుదారిని పోకండి. అవి వేరే వాటికి సంబంధించినవై వుండవచ్చు.
- కంపెనీల ఆర్థిక ఫలితాలపై పేపర్లలో వచ్చే అడ్వర్టైజ్‌మెంట్లను చూసి మోసపోకండి.
- కార్పోరేట్ రంగంలో సంభవిస్తూ వుండే అభివృద్ధికి సంబంధించిన మీడియా రిపోర్టులను చూసి వాటిని గుడ్డిగా అనుసరించకండి. ఎందుకంటే అటువంటివి కొన్ని మోసపూరితమైన, తప్పుదారి పట్టించేవి కావచ్చు.
- మీరు పెట్టిన పెట్టుబడులకు తిరిగి పోస్ట్ డేటెడ్ చెక్కుల ద్వారా చెల్లించేస్తామనే గ్యారంటీల (మరియు రిటర్న్స్ కూడా)ను చూసి మోసపోకండి.

## బ్రోకర్లు మరియు సబ్ బ్రోకర్లతో వ్యవహరించడం

**చెయ్యవలసినవి:**

- సెబి వద్ద నమోదైన బ్రోకర్లు/సబ్ బ్రోకర్లతోనే వ్యవహరించాలి. వారి వద్ద ఉన్న సెబి రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ సరైనదేనా తరచి చూసుకోవాలి.
- మీ తరపున ఎవరు ఆర్డర్లు ఇస్తారు స్పష్టంగా తెలియజేయాలి. బ్రోకర్‌కు/సబ్-బ్రోకర్‌కు మీరిచ్చే ఆదేశాలు/సూచనలు స్పష్టంగా, సందిగ్ధానికి తావులేకుండా ఉండాలి.
- లావాదేవీలు ప్రారంభించడానికి ముందు క్లయింట్ రిజిస్ట్రేషన్ ఫారమ్ మీద సంతకం చేయమని పట్టుపట్టాలి.
- మీరు లావాదేవీలు జరిపే నిబంధనలు, షరతులను పేర్కొంటూ మీ బ్రోకర్/సబ్ బ్రోకర్‌తో ఒప్పందం కుదుర్చుకోవాలి.
- ఒప్పందంపై సంతకం చేయడానికి ముందు ఒప్పందాన్ని, రిస్కులు వెల్లడించే పత్రాన్ని జాగ్రత్తగా చదవాలి.
- ఒప్పందంలో ప్రతి పేజీపై మీరు సంతకం చేయడంతో పాటు బ్రోకర్‌గాని, వారి అధీకృత ప్రతినిధి గాని సంతకం చేసేలా చూడాలి. అంతేకాక సాక్షులు కూడా సంతకాలు చేయాలి. వారి పేరు, అడ్రస్ రాయాలి.
- లావదేవీలు కుదిరిన 24 గంటల లోపల జరిగే ట్రేడింగ్‌కు సంబంధించి చెల్లుబాటయ్యే కాంట్రాక్టు నోట్/ధృవీకరణ పత్రం ఇవ్వమని పట్టుబట్టాలి.
- మీకు అసలు కంట్రాక్టు నోట్/ధృవీకరణ పత్రం అందిన తరువాత దాని నకలుపైన సంతకం చేసి బ్రోకర్ వద్ద ఉంచండి.
- ప్రతి సెటిల్‌మెంట్‌కు బిల్లు అడిగి తీసుకోండి.
- ప్రతి కంట్రాక్టు నోట్‌పైన బ్రోకరు పేరు, ట్రేడింగ్ జరిగిన సమయం, సంఖ్య, లావాదేవీ ధర మరియు బ్రోకరేజి ప్రత్యేకంగా పేర్కొనేలా చూసుకోండి.

- నిర్ణీతకాలానికి ఖాతా నివేదిక ఇవ్వాలని వత్తిడి చేయండి.
- చెల్లింపులు జరిగిన 48 గంటల లోపుల చెల్లింపు/బట్వాడా రశీదులు అందేలా చూసుకోండి.
- వివాదం తలెత్తినప్పుడు జాప్యం చేయకుండా మధ్యవర్తికి/స్టాక్ ఎక్స్చేంజికి/సెబికి లిఖిత పూర్వక ఫిర్యాదు అందజేయాలి.
- సబ్‌బ్రోకర్‌తో వివాదం ఏర్పడితే వెంటనే మెయిన్ బ్రోకర్‌కు తెలియజేయండి.
- స్టాక్ ఎక్స్చేంజిలు/సెబి జారీచేసే నియమ నిబంధనలు, కట్టుబాట్లు, సర్క్యులర్లను గురించి తెలుసుకోండి.
- డిమాట్ ఖాతాలలో మీ పోర్టుఫోలియోను క్రమం తప్పకుండా గమనిస్తుండండి.
- కొనుగోళ్లు జరపడానికి ముందు మీ వద్ద డబ్బు ఉండేలా చూసుకోండి.
- అమ్మడానికి ముందు మీ వద్ద సెక్యూరిటీలు ఉండేలా చూసుకోండి.

**చేయగూడనివి**

- రిజిస్టర్ కాని బ్రోకర్లు లేక సబ్‌బ్రోకర్లు లేక నమోదుకాని ఇతర మధ్యవర్తులతో వ్యవహారాలు జరపకండి.
- నిబంధనలు, షరతులు క్షుణ్ణంగా అర్థం చేసుకోకుండా ఏ మధ్యవర్తితో ఎలాంటి పత్రంపై సంతకం చేయరాదు.
- మీ డిమాట్ ట్రాన్‌శాక్షన్ స్లిప్ పుస్తకాన్ని ఏ బ్రోకరు/సబ్ బ్రోకరు వద్ద ఉంచరాదు.
- బ్రోకర్/సబ్‌బ్రోకర్ మీకు బాగా తెలిసినప్పటికీ లావాదేవీలకు సంబంధించిన అన్ని పత్రాలు తీసుకోకుండా వదిలివేయరాదు.

## మ్యూచువల్ ఫండ్స్

**చేయాల్సినవి**

- పెట్టుబడి పెట్టేముందు ఆఫర్ డాక్యుమెంట్‌ను చదవాలి.
- మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడులు పెట్టడంలో ఇబ్బందులున్నాయి. తప్పనిసరిగా లాభాలు వస్తాయని చెప్పలేం.
- ఏదైనా స్కీములో పెట్టుబడి పెట్టేముందు మీ పెట్టుబడి లక్ష్యం ఏమిటి? ఎంతవరకు నష్టాన్ని భరించగలరనే ప్రాతిపదికను తీసుకోండి.
- ఏదైనా ఫండ్ గతంలో మంచి రాబడిని ఇవ్వడం అనేది భవిష్యత్తుకు సూచిక కాదు. గతంలో వచ్చిన రాబడి భవిష్యత్తులో నిలకడగా ఉండవచ్చు. ఉండకపోవచ్చు.
- మీరు ఇన్వెస్ట్ చేసిన స్కీముల ఎన్ఏవిని క్రమం తప్పకుండా గమనిస్తూ ఉండండి.

- మీ పెట్టుబడులకు/నగదుగా మార్చుకోవడానికి సంబంధించిన ఖాతా నివేదిక అందేలా చూసుకోండి.

**చేయగూడనివి**

- ఎవరో ఏదో కమిషన్ లేక ఇన్సెంటివ్ లేక బహుమతి, మరొకటి ఇస్తున్నారని ఈ స్కీములో పెట్టుబడి పెట్టకండి.
- స్కీము/మ్యూచువల్ ఫండ్ పేరు చూసి ముందడుగు వేయకండి.
- కేవలం స్కీము/ఫండ్ గతంలో సాధించిన పనితీరును, రాబడిని చూసి లేక భవిష్యత్తులో రాబడికి సంబంధించిన హామీలను చూసి పెట్టుబడి పెట్టకండి.
- ఆ పెట్టుబడి వల్ల కలిగే కష్టనష్టాలేమిటో పరిగణనలోకి తీసుకోవడమ మరవవద్దు.
- మీకు ఏవైనా అనుమానాలు గాని/సమస్యలు గాని ఉంటే వాటిని పరిష్కరించుకోవడానికి సరైన అధికారులను కలిసేందుకు వెనుకాడ వద్దు.
- ఎఎంఎఫ్ఐ వద్ద నమోదు కాని ఏజెంట్/బ్రోకర్ డీలర్‌తో వ్యవహారాలు జరపకండి.

## బై బ్యాక్

**చేయాల్సినవి**

- ప్రతిపాదిత బై బ్యాక్‌కు సంబంధించిన ప్రత్యేక తీర్మానాన్ని వివరంగా చదవండి. ఆ తరువాతే ఓటు చేయండి.
- బై బ్యాక్‌లో ఇవ్వజూపిన ధరను, గత కొద్ది నెలల్లో మార్కెట్ ధరను, ప్రతి షేరుపై కంపెనీ ఆర్జనను, బుక్ వాల్యూను పోల్చి చూసుకుని ఆ తరువాత ఇవ్వజూపిన ధర సహేతుకమూందా కాదా నిర్ణయించుకోండి.
- షేర్లను కంపెనీకి అమ్మేందుకు దరఖాస్తు చేసుకునే విధానాన్ని, సూచనలను జాగ్రత్తగా చదవండి.
- మీ దరఖాస్తు నిర్ణీత సమయంలో కలెక్షన్ సెంటర్‌కు చేరేలా చూసుకోండి.
- ఆఫర్ లెటర్‌లో పేర్కొన్న అన్ని పత్రాలను జతచేయండి.
- ఆఫర్ లెటర్‌లో పేర్కొన్న రీతిలో (పోస్టు/కొరియర్/చేతితో అందజేయడం/ఆర్డినరీ పోస్టు మొదలగునవి) దరఖాస్తును పంపండి.
- కంపెనీకి అమ్మజూపిన షేర్లకు సంబంధించి కంపెనీ నుంచి ఎలాంటి ప్రత్యుత్తరం రానప్పుడు మర్చంట్ బ్యాంకర్‌ను సంప్రదించండి.
- ఏదైనా సమస్య వచ్చినప్పుడు ఆఫర్ లెటర్‌లో పేర్కొన్న సంబంధిత అధికారిని సంప్రదించండి.

- కంపెనీల చట్టాన్ని ఉల్లంఘించినట్లయితే కంపెనీల రిజిస్ట్రార్‌ను సంప్రదించండి.

**చేయగూడనివి**

- ఒకటి కన్నా ఎక్కువ దరఖాస్తులను సమర్పించకండి.
- దరఖాస్తును స్పష్టంగా, పూర్తిగా నింపడం మరవవద్దు.
- దరఖాస్తును నలిపేయకండి.
- దరఖాస్తును తప్పుడు చిరునామాకు పంపకండి.
- ఆఫర్ ముగిసిన తరువాత దరఖాస్తును పంపకండి.
- దరఖాస్తులో పూర్తి సమాచారం ఇవ్వడం మరవవద్దు.
- దరఖాస్తుపై సంతకం చేయడం మరవవద్దు.
- దరఖాస్తులో తప్పుడు/భిన్నమైన సమాచారం ఇవ్వకండి.

## ఓపెన్ ఆఫర్ (టేకోవర్ నిబంధనల ప్రకరాం)

**చేయాల్సినవి**

- ఏదైనా ఆఫర్ తీసుకోవాలని నిర్ణయించుకోవడానికి ముందు పోటీ ఆఫర్లను గురించి మరియు ఆఫర్ సవరణ గురించి/ఆఫర్ ధర గురించి తెలుసుకోండి.
- పోటీ ఆఫర్లను గురించి లేక సవరించిన ఆఫర్ల వివరాల గురించి తెలుసుకునేందుకు జాతీయ దినపత్రికలను/సెబి వెబ్‌సైట్‌ను చూడండి.
- ఆఫర్ లెటర్‌లో పేర్కొన్న విధంగా ఏ ఆఫరైనా చట్టబద్ధమైన అనుమతులపై ఆధారపడి ఉంటుంది.
- ప్రకటించిన ఆఫర్ వల్ల కంపెనీ డిలిస్టింగ్ అవుతుందా పరిశీలించి చూసుకోవాలి.
- డిమాట్ షేర్లయినట్లయితే ఆఫర్ గడువు ముగియడానికి ముందే స్పెషల్ డిపాజిటరీ అకౌంట్‌లో జమలు జరిగేట్లు చూసుకోండి.
- ఆఫర్ లెటర్‌లో పేర్కొన్న డాక్యుమెంట్ల అందజేసే వేళలు/రోజులు ఏవో జాగ్రత్తగా గమనించండి.
- మీ అంగీకారాన్ని తెలియజేయడానికి ముందు ఆఫర్‌ను సవరించే చివరి రోజు (అంటే ఆఫర్ ముగియడానికి 7 పని దినాల ముందు) వరకు వేచి ఉండండి.
- మీ షేర్ల అమ్మకాన్ని ఉపసంహరించుకోదలచినట్లయితే ఆఫర్ లెటర్‌తో ఉన్న విత్‌డ్రాయల్ ఫారమ్‌ను ఏదైనా నిర్ధారిత కలెక్షన్ సెంటర్‌లో ఆఫర్ ముగియడానికి 3 పని దినాల ముందు వరకు సమర్పించవచ్చు.

- ఆఫర్ అంగీకరించే ఫారమ్, ట్రాన్స్‌ఫర్ డీడ్, డిపాజిటరీ సూచన, విత్‌డ్రాయల్ ఫారమ్ అన్నింటిపైన సంతకం ఒకే విధంగా మరియు కంపెనీలో చేసిన తీరులోనే ఉండేలా చూసుకోండి.
- ఆఫర్ డాక్యుమెంట్ అందనట్లయితే తెల్లకాగితం మీద అవసరమైన వివరాలను పొందుపరుస్తూ దరఖాస్తు చేయవచ్చు లేక ఆఫర్ నుంచి ఉపసంహరించుకోవచ్చు.

**చేయగూడనవి**

- మీ అంగీకారాన్ని తెలియజేసేందుకు చివరి తేదీ వరకు వేచి చూడకండి.
- మీరు పంపే ట్రాన్స్‌ఫర్ డీడ్‌లో కొనుగోలుదారు/ట్రాన్స్‌ఫరీకి సంబంధించిన వివరాలు నింపకండి.
- అసంపూర్తి దరఖాస్తు ఫారమ్‌ను/చెల్లని డాక్యుమెంట్లను ఫైల్ చేయకండి .

## సమీకృత పెట్టుబడి పథకాలు

**చేయాల్సినవి**

- ఆ సంస్థ సెబి వద్ద నమోదైందా లేదా తరచి చూసుకోవాలి.
- ఆఫర్ డాక్యుమెంట్‌ను జాగ్రత్తగా చదవాలి.
- పథకం మదింపు నివేదికను చదవాలి.
- ప్రాజెక్టు సాధ్యాసాధ్యాలను తనిఖీ చేసి చూసుకోవాలి.
- ప్రమోటర్ల నేపథ్యం/నైపుణ్యం పరిశీలించి చూసుకోవాలి.
- ఆస్తులపై సంస్థకు స్పష్టమైన, సరైన హక్కు ఉందా పరిశీలించాలి.
- పథకాన్ని అమలు చేయడానికి సమీకృత పెట్టుబడి నిర్వహణ కంపెనీ (సిఐఎంసి)కి అవసరమైన వనరులున్నాయా లేదా సరిచూసుకోవాలి.
- స్కీము క్రెడిట్ రేటింగ్/అమలు జరిగే కాలం ఎంతో తనిఖీ చేయాలి.
- గతంలో ఏవైనా స్కీములు ఉంటే వాటికి సంబంధించిన హామీలు అమలు జరిగిన తీరు పోల్చి చూసుకోవాలి.
- ప్రతి ఆర్థిక సంవత్సరం ముగిసిన రెండు నెలల లోపల సిఐఎంసి వార్షిక నివేదికను పంపేలా చూసుకోవాలి.
- ఏదైనా పెట్టుబడిపై రాబడికి సంబంధించి సెబి గ్యారంటీ ఇవ్వదు. ఇన్వెస్టర్లకు సెబి నగదు చెల్లింపులు జరపదు అనే విషయాన్ని గుర్తుంచుకోండి.

**చేయగూడనవి**

- సెబి వద్ద నమోదుకాని సమీకృత పెట్టుబడి పథకంలో మదుపు పెట్టవద్దు.
- రాబడికి సంబంధించి చేసే సూచనలు, హామీలు లేక మార్కెట్ వదంతులు/ప్రకటనలు చూసి మోసపోకండి.

## డెరివేటివ్‌లు

**చేయాల్సినవి**

- అన్ని నియమాలు, నియంత్రణలు, బైలాస్ మరియు ఎక్స్‌చేంజిలు వెల్లడించిన అంశాలనన్నింటిని చదవండి.
- సెబి వద్ద నమోదైన ట్రేడింగ్ మెంబర్ (టిఎం) ద్వారా లేక ఎక్స్‌చేంజిలో నమోదైన టిఎం అధీకృత వ్యక్తి ద్వారా మాత్రమే ట్రేడింగ్ జరపండి.
- అధీకృత వ్యక్తితో వ్యవహరించేటప్పుడు టిఎం లేక అధీకృత వ్యక్తి నుంచి మాత్రమే కంట్రాక్టు నోట్ పొందేలా చూసుకోండి.
- బ్రోకరేజి/చెల్లింపులు/మార్జిన్లు మొదలగునవి కేవలం టిఎంకు మాత్రమే చెల్లించండి.
- ప్రతి ట్రేడింగ్‌కు సంబంధించి మీ టిఎం సంతకం చేసిన కంట్రాక్టు నోట్ అందేలా చూసుకోండి.
- మార్జిన్ కోసం మీరు టిఎం వద్ద చేసిన డిపాజిట్‌కు గాను రశీదు పొందండి.
- క్లయింట్–టిఎం ఒప్పందం వివరాలను చదవండి.
- మీకు టిఎంకు పరస్పరం ఉన్న హక్కులు, బాధ్యతలు ఏమిటో తెలుసుకోండి.
- మార్కెట్‌లో మీరు పెట్టే పెట్టుబడులకు/ఆశించే మార్జిన్లతో ముడిపడి ఉన్న రిస్కులను గురించి తెలియండి.
- మీ ఫ్యూచర్స్ పరిస్థితికి అనుగుణంగా మార్కెట్ కేటాయింపుల నుంచి టిఎం ద్వారా రోజువారి వసూళ్లు/చెల్లింపులు జరపాలి.

**చేయగూడనవి**

- రిస్క్ డిస్‌క్లోజర్ డాక్యుమెంట్లను చదివి అర్థం చేసుకోవడానికి ముందు ట్రేడింగ్ జరపకండి.
- ఏదైనా ప్రొడక్టు వల్ల కలిగే నష్టాలు మరియు లాభాల గురించి అవగాహన లేకుండా దాని లావాదేవీలు జరపవద్దు.

## కొనుగోలు ప్రక్రియ

### ప్రొడక్టులను ఎక్కడి నుంచి కొనాలి?

- బ్రోకర్లు: బ్రోకర్లు వివిధ రకాల సేవలను అందజేస్తారు. ఈక్విటీలు, డెట్ మరియు డెరివేటివ్ ప్రొడక్టులు, మ్యూచువల్ ఫండ్ యూనిట్లు, ఐపిఓలు మొదలగునవి కొనడానికి/ అమ్మ డానికి సేవలు అందిస్తారు.
- బ్యాంకులు: ఈక్విటీలు, డెట్ మరియు డెరివేటివ్ ప్రొడక్టులు, మ్యూచువల్ ఫండ్ యూనిట్లు, ఐపిఓలు మొదలగునవి కొనడానికి/అమ్మడానికి బ్యాంకులు తమ వెబ్‌సైట్ల ద్వారా మరియు భౌతికంగా సౌకర్యాలు కల్పిస్తాయి.
- మ్యూచువల్ ఫండ్స్: ఆన్‌లైన్ ద్వారా మరియు భౌతికంగా మ్యూచువల్ ఫండ్స్ కొనేందుకు/ అమ్మేందుకు దాదాపు అన్ని మ్యూచువల్ ఫండ్స్ సౌకర్యాలు కల్పిస్తాయి.
- స్టాక్ ఎక్స్‌చేంజీలు: క్లోజ్ ఎండెడ్ మ్యూచువల్ ఫండ్స్‌ను స్టాక్ ఎక్స్‌చేంజిలలో ట్రేడింగ్ జరుపుతారు. వాటిని బ్రోకర్ల ద్వారా కొనవచ్చు. ఓపెన్ ఎండెడ్ మ్యూచువల్ ఫండ్స్‌ను కూడా స్టాక్ ఎక్స్‌చేంజి వేదికగా కొనవచ్చు/అమ్మవచ్చు.

### క్యాపిటల్ మార్కెట్‌లో మదుపరులు కావడానికి....

- పాన్‌కార్డు ఉండటం మొదటి ఆవశ్యకత. ఇన్వెస్టర్లందరికీ ఇది తప్పనిసరి.
- ఓ బ్యాంక్ ఖాతా, డిమాట్ ఖాతా ఉండటం ఇతర అవసరాలు ఫండ్స్, సెక్యూరిటీల కోసం వసూళ్లు/చెల్లింపులు జరిపేందుకు వీలుగా డిమాట్ ఖాతాను, బ్యాంక్ ఖాతాను కలుపుతారు.
- ఆ తరువాత ఓ బ్రోకర్‌ను ఎంపిక చేసుకోవాలి. కెవైసి ఫారమ్ నింపాలి. బ్రోకర్-క్లయింట్ ఒప్పందం కుదుర్చుకోవాలి.
- ఆ తరువాత బ్రోకరు మీకు ఓ ప్రత్యేక గుర్తింపును కేటాయిస్తారు. అది మీ గుర్తింపుగా పనిచేస్తుంది.
- ఇక మీరు సెక్యూరిటీలను కొనడం/అమ్మడం చేయవచ్చు.

# ఏ సంస్థను ఎవరు నియంత్రిస్తారు

ఫైనాన్షియల్ మార్కెట్‌లో పనిచేసే వివిధ రకాల కంపెనీలు/ఇంటర్మీడియరీలు/సేవా సంస్థల జాబితా దిగువ ఇవ్వడం జరిగింది. వాటిని నియంత్రించే సంబంధిత సంస్థల పేరు రెండవ కాలమ్‌లో ఇవ్వడం జరిగింది.

| సంస్థ రకం | నియంత్రించే సంస్థ |
|---|---|
| ఆడిటర్లు | ఐసిఎఐ/సిఎజి |
| బ్యాంకులు | ఆర్‌బిఐ |
| బ్యాంకులు–ఇష్యూ కలెక్షన్ | సెబి |
| చిట్‌ఫండ్స్ | చిట్ ఫండ్ల రిజిస్ట్రార్ |
| సమీకృత పెట్టుబడి పథకాలు | సెబి |
| కంపెనీలు–అన్ని | ఎంసిఎ/ఆర్‌ఓసి |
| కంపెనీలు–లిస్టెడ్ | ఎంసిఎ/ఆర్‌ఓసి/సెబి/ఎస్‌ఇ |
| కంపెనీ సెక్రటరీలు | ఐసిఎస్‌ఐ |
| సహకార బ్యాంకులు | ఆర్‌బిఐ |
| కాస్ట్ అకౌంటెంట్లు | ఐసిడబ్ల్యుఎఐ |
| క్రెడిట్ రేటింగ్ ఏజెన్సీలు | సెబి |
| కస్టోడియల్ సర్వీసులు | సెబి |
| డిబెంచర్ ట్రస్టీలు | సెబి |
| డిపాజిటరీలు | సెబి |
| డిపాజిటరీ పార్టిసిపెంట్లు | సెబి/ఎన్‌ఎస్‌డిఎల్/సిడిఎస్‌ఎల్ |
| విదేశీ పెట్టుబడి సంస్థలు | సెబి |
| హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీలు | ఎన్‌హెచ్‌బి |
| ఇన్సూరెన్స్ బ్రోకర్లు/ఏజెంట్లు | ఐఆర్‌డిఎ |
| ఇన్సూరెన్స్ కంపెనీలు | ఐఆర్‌డిఎ |
| ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకర్లు (మర్చంట్ బ్యాంకర్లు) | సెబి |
| పెట్టుబడిదారుల సంఘాలు | సెబి |
| మీడియా (వార్తాపత్రికలు, మేగజిన్లు, టీవి) | ఎంఐబి |
| మ్యూచువల్ ఫండ్స్ మరియు అసెట్ మేనేజిమెంట్ కంపెనీలు | సెబి |
| మ్యూచువల్ ఫండ్ బ్రోకర్లు/ఏజెంట్లు | ఎఎంఎఫ్ఐ/సెబి |
| నాన్–బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీలు (ఎన్‌బిఎఫ్‌సిల) | ఆర్‌బిఐ |
| నిధి కంపెనీలు | ఎంసిఎ |
| ప్లాంటేషన్ కంపెనీలు | సెబి |
| పోర్టుఫోలియో మేనేజర్లు | సెబి |
| రిజిస్ట్రార్లు మరియు షేర్ల బదిలీ ఏజెంట్లు | సెబి |
| స్టాక్ బ్రోకర్లు | సెబి/ఎస్‌ఇ |
| స్టాక్ ఎక్స్‌చేంజిలు | సెబి |
| సబ్–బ్రోకర్లు | సెబి |
| వెంచర్ క్యాపిటల్ ఫండ్స్ | సెబి |

# స్వీకారం మరియు సంబంధం లేదనడం

## స్వీకారం

మదుపరుల కోసం రూపొందించిన ఈ పుస్తకానికి అవసరమైన సమాచారాన్ని సేకరించి/సంకలనం చేసి/రూపాంతరం చేసి పుస్తకరూపం ఇవ్వడం జరిగింది. ప్రధానంగా కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ (www.mca.gov.in), మదుపరుల విద్య మరియు రక్షణ నిధి (www.iepf.gov.in), సెబి (www.sebi.gov.in), ఎన్ఎస్ఇ (www.nseindia.com), బిఎస్ఇ (www.bseindia.com), ఎంసిఎక్స్-ఎస్ఎక్స్ (www.mcx-sx.com) మరియు ప్రైమ్ డేటాబేస్ (www.prime-database.com) వెబ్‌సైట్లతో పాటు ఐసిఎస్ఐ మరియు ఐసిడబ్ల్యుఎఐ తయారు చేసిన పఠన సామగ్రి ఇందుకు ఉపకరించాయి.

## సంబంధం లేదని చెప్పడం

ఇక్కడ పొందుపరచిన సమాచారం కేవలం సమాచార వ్యాప్తి కోసం, క్యాపిటల్ మార్కెట్‌కు సంబంధించిన వివిధ అంశాలను గురించి మదుపరుల్లో జాగృతిని కలుగజేయడానికి ఇవ్వడం జరిగింది. ఈ పఠన సామగ్రిని తయారు చేయడానికి అవసరమైన సమాచారాన్ని క్రోడీకరించడంలో/సంకలనం చేయడంలో/తయారు చేయడంలో తగిన శ్రద్ధ, జాగ్రత్త తీసుకోవడం జరిగింది. ఈ పుస్తకంలో పొందుపరచిన అంశాల ఆధారంగా ఎవరైనా వ్యక్తులు తీసుకునే చర్యలు, నిర్ణయాల వల్ల యాదృచ్ఛికంగా జరిగే కష్టనష్టాలకు కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు లేక సంపాదకునికి లేక ఈ పఠనా సామగ్రిని పంపిణీ చేస్తున్న సంస్థలకు సంబంధం ఉండదు.

క్యాపిటల్ మార్కెట్‌కు సంబంధించిన శాసనాలు/నిబంధనలలో నిరంతరం మార్పులు చేయడం ద్వారా నవీకరించడం జరుగుతోంది. అందువల్ల మదుపరులు తాజా శాసనాలు/నిబంధనలను స్వయంగా తెలుసుకోవాలి. దీనికోసం సంబంధిత నియంత్రణ సంస్థ వెబ్‌సైట్‌ను సందర్శించడం గాని, ఆ సంస్థ కార్యాలయాన్ని సంప్రదించటం గాని చేయాలి.

• • • • • •